క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

రాజాపేట : మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు కోయ మధు, చల్మలపల్లి లక్ష్మణ్, దాచపల్లి శ్రీను, జెన్న సిద్దులు, శంకర్, ఉపేందర్, చిరంజీవులు, సురేష్, విజయ్, బీరయ్య, సంతోష్, మధు, భాస్కర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నల్ల లక్ష్మణ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం మాదిగ మహాజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల లక్ష్మణ్‌మాదిగ, ఉపాధ్యక్షులుగా పోతగల్ల మల్లేశ్, కొమ్ము ఊషయ్య, పెద్దల నాగేశ్, ప్రధానకార్యదర్శిగా ఎర్ర భిక్షపతి, సహాయ కార్యదర్శులుగా కరగల్ల శ్రీను, నల్ల లింగస్వామి, బాలెందర్, కోశాధికారిగా పోతగల్ల బాబు, ప్రచారకార్యదర్శులుగాఎడ్ల లింగస్వామి, చెర్కు నరేశ్, గౌరవ అధ్యక్షులుగా పోతగల్ల దానయ్య, పెద్దల చక్రపాణి, గౌరవ సలహాదారులుగా కరగల్ల కుమార్, ఎర్ర శంకర్, కార్యవర్గ సభ్యులుగా రవి, వడ్డేపల్లి యాదగిరి, నల్ల దానయ్య, బాలస్వామి, మదిర నరేశ్, సతీష్ ఎన్నికయ్యారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవ్



బండారు జయశ్రీని సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

భువనగిరి : పట్టణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరిపే నర్సింగ్‌రావు, సత్యనారాయణరెడ్డి, జ్ఞానప్రకాష్‌రెడ్డి, బండారు శ్రీనివాస్‌రావు, శెట్టి బాలయ్య యాదవ్, దిడ్డి బాలాజీ, పురస్కార గ్రహీతలు పూస లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీటీసీ సభ్యులు కాసుల సత్యనారాయణరెడ్డి, బండారు జయశ్రీ, పోరెడ్డి రాజేశ్వరీ, చల్లా జయశ్రీ పాల్గొన్నారు.

శవ పేటిక అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన దివంగత గుంషావళి జ్ఞాపకార్థం ఆయన భార్య షహనాబేగం, కుమారులు ఆదివారం స్థానిక కాశగూడెం మసీదుకు రూ.40 వేల విలువైన శవ పేటికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయత్ అలీ, ముబారక్, కూతురు మెహరాజ్ భాను తదితరులు పాల్గొన్నారు.

బత్తిని రాజుకు సన్మానం

మోత్కూరు : ఇటీవల డాక్టరేట్ పొందిన బత్తిని రాజును ఆదివారం మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సూదగాని పాండు, బత్తిని తిరుమలేష్, బత్తిని వెంకటేష్, కారుపోతుల ముత్యాలు, బత్తిని ముత్తయ్య, బత్తిని గోపాల్, శ్రీను, రఘు, ధర్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాడే తాళమైంది..



తరగతి గది తలుపులకు కట్టిన తాడు

భూదాన్‌పోచంపల్లి : మండలంలో ని అంతమ్మగూడెంలోని ప్రభుత్వ పాఠశాల రెండేళ్లుగా మూతపడింది. పాఠశాలకు సంబంధించిన ఫర్నీచర్, బీరువా, వంట పాత్రలు, కుర్చీలు, మైక్‌సెట్, వీల్‌చైర్ తదితర విలువైన వస్తువులను ఓ గదిలో వేశారు. అయితే ఆ తరగతి గది తలుపులకు గొళ్లెం విరిగిపోవడంతో తాడు కట్టి వదిలేశారు. దీంతో అందులో ఉన్న విలువైన వస్తువులకు రక్షణ కరువైంది. విరిగిన గొళ్లెంను కొత్తగా అమర్చి తాళం వేసి వస్తువులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తలుపులకు గొళ్లెం ఏర్పాటు చేసి తాళం వేయాలని స్థానికులు కోరుతున్నారు.

పేరుకే మండలం.. సమస్యలు అనేకం

- మోటకొండూర్ మండలం ఏర్పాటై తొమ్మిదేళ్లయినా అభివృద్ధి అంతంతే..
- అద్దె భవనాలు.. కమ్యూనిటీ హాల్స్‌లోనే ప్రభుత్వ కార్యాలయాలు
- ఇన్‌చార్జ్ అధికారులతోనే కొనసాగుతున్న పాలన



అద్దెభవనంలో కొనసాగుతున్న పోలీస్‌స్టేషన్



సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఏఈ కార్యాలయం

మోటకొండూర్: పరిపాలన సౌలభ్యం, ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు గత ప్రభుత్వం నూతన జిల్లాలతో పాటు మండలాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా యాదగిరిగుట్ట, ఆత్మకూర్(ఎం), గుండాల, ఆలేరు మండలాల్లోని 18 గ్రామ పంచాయతీలను కలుపుకుని మెటకొండూరును నూతన మండల ంగా ఏర్పాటు చేశారు. మండలంగా ఏర్పాటై ఏళ్లు గడుస్తున్న ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదు. ఇప్పటివరకు మండలంలో పశువైద్య కేంద్రం లేదు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి వెటర్నరీ సెంటర్‌కు మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు చాడ, చందేపల్లి పశు సహాయక కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఎంఈఓ కార్యాలయం మినహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇంకా అరకొర వసతులున్న అద్దె భవనాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్‌లోనే కొనసాగుతున్నాయి. పోలీస్‌స్టేషన్ అద్దెభవనంలో కొనసాగుతుండగా తహసీల్దార్ కార్యాలయం సాంఘీక బాలుర వసతి గృహంలో, ఎంపీడీఓ కార్యాలయం ప్రాథమిక పాఠశాలలో, అగ్రికల్చర్ కార్యాలయం రైతు వేదికలో, విద్యుత్ ఏఈ కార్యాలయం సబ్‌స్టేషన్ గదిలో కొనసాగుతుంది. ఇదిలా ఉండగా వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావడానికి లింక్ రోడ్లు కూడా సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఇన్‌చార్జ్ అధికారులతోనే..

మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇన్‌చార్జ్ అధికారులతోనే పాలన కొనసాగుతోంది. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. విద్యుత్ ఏఈ, సబ్ ఇంజనీర్ ఇద్దరు యాదగిరిగుట్టలో పని చేస్తూ ఇక్కడ ఇన్‌చార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే రాజాపేట మండల పంచాయతీరాజ్ ఏఈ, మిషన్ భగీరథ ఏఈలు ఇక్కడ ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉండగా ఏపీఓ, అటెండర్ పోస్టులు ఇన్‌చార్జ్‌లతో కొనసాగిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబ్ ఆర్డినెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ పోస్ట్, తేర్యాల యూపీఎస్‌లో 5 పోస్టులు, మాటూర్‌లో హిందీ ఒక పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి ఏఎన్‌ఎం, అటెండర్, వాచ్‌మెన్, మాటూర్ మొదటి ఏఎన్‌ఎం ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలానికి కావాల్సిన వసతులు, కార్యాలయాలు, అధికారుల ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మోటకొండూర్ మండలంగా ఏర్పాటై ఏళ్లు గడుస్తున్న సమస్యలు మాత్రం తీరడం లేదు. పలు ప్రభుత్వ కార్యాలయాలు ఇన్‌చార్జ్ అధికారులతో కొనసాగుతున్నాయి. పూర్తిస్థాయి అధికారులను నియమించడం లేదు. ఇప్పటికైన మండల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి అధికారులను నియమించాలని కోరుతున్నాం.

– జివిలికపల్లి వెంకటేష్

ఇబ్బందులు పడుతున్నాం



మోటకొండూర్ మండలం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి మోటకొండూర్‌కు వెళ్లడానికి లింక్ రోడ్లు వేయడం లేదు. గత మండల కేంద్రాలకు వెళ్లినట్లు సులభంగా మోటకొండూర్ వెళ్లడానికి రవాణ సౌకర్యం లేదు. దీంతో మండల కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బంది పడాల్సి వస్తోంది.

– కోల కృష్ణగౌడ్, అమ్మనబోలు

పక్కా భవనాలు నిర్మించాలి



మండలంగా ఏర్పాటై తొమ్మిదేళ్లవుతున్న జరిగిన అభివృద్ధి మాత్రం శూన్యం. ప్రభుత్వ కార్యాలయాలకు స్థల కేటా యింపు జరపకుండా కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలకు స్థల సేకరణ జరిపి వెంటనే పక్కా భవనాలు నిర్మించాలని కోరుతున్నాం.

– గంధమల్ల లింగస్వామి, నాంచారిపేట

సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలి



మాట్లాడుతున్న కందుకూరి శ్రీరాములు

భూదాన్‌పోచంపల్లి : సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు అన్నారు. ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో త్రివేణి సాహితీ సంఘం, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్, కల్పనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సరాదిని పురస్కరించుకుని కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు పాల్గొని తమ కవితలను వినిపించారు. కవితల సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం కవులను శాలువా కప్పి సన్మానించారు. వివిధ చేతివృత్తుల్లో విశిష్ట సేవలందిస్తున్న భారత వినోద్, పుట్టపాక యాదయ్య, రచ్చ గణేశ్‌లకు ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల ప్రధానకార్యదర్శి డాక్టర్ బెల్లంకొండ సంపత్‌కుమార్, ప్రముఖ కవి గుండెల్లి ఇస్తారి, శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, త్రివేణిసాహితీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తడక యాదగిరి, మాజీ అధ్యక్షుడు పట్నం కృష్ణకుమార్, కేవీటీ స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్నాటి వెంకటబాలసుబ్రమణ్యం, మాజీ ఉపసర్పంచ్ భారత లవకుమార్, త్రివేణి సాహితీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంటి దయానంద్, గజ్జెల రామకృష్ణ, రాపోలు జ్ఞానేశ్వర్, డాక్టర్ పాండాల మహేశ్వర్, దోర్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

– ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: ఈ ఏడాదంతా ఆలేరు నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో, సుభిక్షంగా, పాడి పంటలతో మంచిగా ఉండాలని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని కోరుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం ఆయన తన నివాసంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల తొలి పండుగ ఉగాది అన్నారు. ప్రజలంతా ఈ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు, ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం అంతా ఆలేరు అభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టి, అభివృద్ధిలో మరింత ముందుకెళ్తానని చెప్పారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, యాదగిరి క్షేత్రం అర్చకులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ హుండీని ఆదివారం లెక్కించారు. ఏడాదికి గాను రూ.25,500 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల మల్లేశం, పాశం సంజయ్‌బాబు, ఆకుల ధర్మయ్య, లందగిరి భీమయ్య , వెంకటేశం, కానుగు శేఖర్, కుదుముల బస్వారెడ్డి, మన్నెం శంకర్, కొయ్యడ సైదులు, దుబ్బాక శశిధర్‌రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మాసాయిపేటలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ బుడిగె నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులతో ఐక్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, కవిడె మహేందర్, పల్లెపాటి సురేష్, అశోక్ పలువురు నాయకుల పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



పుస్తకాలు అందజేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఏశాల అశోక్ తో పట్టణ కేంద్రంలోని పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌కు ఆదివారం పలు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెరిగుతుందన్నారు. గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే గ్రామీణప్రాంత యువతకు మేలు జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు ఎస్. శివలింగం, బానోతు భాస్కర్ నాయక్, నర్సింహ నాయక్, వడ్లకొండ మురళి పాల్గొన్నారు.

‘మోత్కూరు ఆత్మ గీత’ సీడీ ఆవిష్కరణ



సీడీ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : మోత్కూరుకు చెందిన సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ రచించి స్వర కల్పన చేసిన ఉగాది బోనం మోత్కూరు ఆత్మ గీత ఆడియో సీడీని శనివారం రాత్రి స్థానిక బొడ్రాయి బజార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కల్వల ప్రకాష్‌రాయుడు ఆవిష్కరించారు. జబర్దస్త్ కమెడియన్ రాజమౌళి చేసిన కామెడీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు అంబటి వెంకన్న, కోదారి శ్రీనివాస్, అభినయ కళా సమితి ఉపాధ్యక్షులు సతీష్‌చారి, సహాయ కార్యదర్శి గుంటి దేవా, అభ్యుదయ కళా నిలయం కార్యదర్శి ఎస్.ఎస్.చారి, ప్రజాభారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు, స్థానిక ఎంఈవో తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, తిరుమలగిరి గెజిటెడ్ హెడ్ మాస్టర్ దామెర శ్రీనివాస్, బయ్యని రాజు, ఎ.మహేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్యవచన కవితల పోటీల్లో హరికిషన్‌కు బహుమతి

రామన్నపేట : ఉగాది పండుగను పురుస్కరించుకుని ఈనెల 29న చౌటుప్పల్ అక్షర కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పద్యవచన కవితల పోటీల్లో రామన్నపేటకు చెందిన పాల్వంచ హరికిషన్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ‘నేలతల్లిని కాపాడుకుందాం – సహజ వనరులను పరిరక్షించుకుందాం’ శీర్షికన నిర్వహించిన పోటీల్లో శ్రీ విశ్వావసు లోనైనా కవితను చదివి నాలుగో బహుమతి సాధించారు. బాసర త్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్ అలిసేరు గోవర్ధన్, పద్మశ్రీ పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు.

స్వర్ణగిరీశుడికి కలశాభిషేకం



స్వర్ణగిరి క్షేత్రంలో స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివా రికి ఆదివారం విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని అష్టోత్తర శత ఘటాభిషేకం, 108కలశాలతో అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తో మా ల సేవ, సహస్రనామార్చన, నిత్యకల్యా ణ ం నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాదం వితరణ చే శారు. సాయంత్రం కల్పవృక్ష వాహనంపై స్వామి వారిని ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు.

ఘనంగా తెలుగు సంవత్సరాది వేడుకలు



భువనగిరి : బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకలో పాల్గొన్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ..



మోత్కూరు : ముత్యాలమ్మకు బోనాలు ఎత్తుకుని వెళ్తున్న భక్తులు

భువనగిరి : మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, సీనియర్ నాయకులు నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ,చందా మహేందర్ గుప్తా, వైజయంతి, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాళ్లబంది సుధాకర్, సుధాకర్, మంగునర్సింగ్‌రావు, బట్టు క్రాంతి పాల్గొన్నారు.

పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో..

శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాంగ శ్రవణంతో పాటు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోల్లూరి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి నాగరాజుశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ సభ్యులు టి రవికుమార్, నాయకులు రవీందర్‌రెడ్డి, దేవరకొండ నర్సింహాచారి, దుర్గ భవానీ, సాబన్‌కార్ వెంకటేశం, కృష్ణ,శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, సంతోషమాత దేవాలయం, సాయిబాబా ఆలయంలో పంచాగం చదివి వినిపించారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఉగాది పర్వదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంతో పాటు కనుముకులలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగాన్ని చదివి వినిపించారు. ఇంద్రియాల గ్రామంలోని శ్రీ రాజగోపాలస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు కోట మల్లారెడ్డి పుష్పలత, సీత సత్యనారాయణ, అంకం వినోద్, చింతల రామకృష్ణ పాల్గొన్నారు.

మత్స్యగిరిలో..

వలిగొండ : మండలంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు పంచాంగం చదివి వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

బీరప్ప దేవాలయంలో..

అడ్డగూడూరు : మండలవ్యాప్తంగా ఆదివారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. మండల పరిధిలోని చౌల్లరామారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లోని దేవాలయాల్లో పంచాంగం చదివి వినిపించారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలవ్యాప్తంగా విశ్వావసు నామ సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి పంపిణీ చేశా రు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా ఆదివారం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ పఠనం చేశారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలవ్యాప్తంగా ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మోటకొండూర్: మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ఇంటిని మామిడి తోరణాలతో అలంకరించి పిండి వంటలు, ఉగాది పచ్చడి దేవుడిక నైవేద్యంగా సమర్పించి సేవించారు. గ్రామాల్లోని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి పంచాగ శ్రవణాన్ని చేయించుకున్నారు.

ఆత్మకూరు(ఎం): ఉగాది పండుగ వేడుకలను మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగం శ్రవణం వినిపించారు. కార్యక్రమంలో పురోహితులు గంగాధర్, కార్తీకశర్మ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలవ్యాప్తంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో ఆదివారం పంచాగం చదివి వినిపించారు.

రాజాపేట : మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అభయాంజనేయ స్వామి, శ్రీరామకృష్ణ సాయి మందిరం, శివాలయం, రేణికుంటలోని సకంల్ప సిద్ధి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ఆలయ పూజారులు పంచాంగ శ్రవణం పఠించారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా ఆదివారం ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.

గుండాల : మండల వ్యాప్తంగా ఆదివారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణాన్ని వీక్షించారు.

చౌటుప్పల్ : శ్రీవిశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రామాలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, బత్తుల శ్రీశైలం, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఎం.సత్యనారాయణ, గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, సుర్వి నర్సింహ, వర్కాల రవి, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో, కల్వల సుధాకర్‌రాయుడు నివాస గృహంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి సూరిబాబు శర్మ, లక్ష్మనమూర్తి శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, బయ్యని పిచ్చయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ ఐర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, జంగ శ్రీను, గౌరు శ్రీనివాసులు, సత్యనారాయణచారి పాల్గొన్నారు.

మన్‌కీబాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

భువనగిరి : భారత ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీవీలో స్థానిక నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, నాయకులు నర్ల నర్సింగ్‌రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, వైజయంతి, రత్నపురం బలరాం పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ 120వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు.

చౌటుప్పల్ : ప్రధాని మోదీ నరేంద్రమోదీ నిర్వహించే మన్‌కీబాత్ 120వ ఎపిసోడ్‌ను ఆదివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీదక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు పిల్ల బుచ్చయ్య, బండారు మహేందర్‌రెడ్డి, కడారి అయిలయ్య, పర్నె అంజిరెడ్డి, ఊదరి రంగయ్య , ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, కొండాపురం దుర్గయ్య, పల్లె వెంకట్‌రెడ్డి, పర్నె శేఖర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

మూసీని కమ్మేసిన గుర్రపుడెక్క



జూలూరు - రుద్రవెల్లి మధ్య మూసీ కాలువను కమ్మేసిన గుర్రపుడెక్క

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు – రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న మూసీనదిని గుర్రడెక్కా కమ్మేసింది. నీటి ప్రవాహం బాగా తగ్గి, ఎండలు పెరగడంతో గుర్రపుడెక్క ఏపుగా పెరిగి పచ్చని పంటపొలాన్ని తలపిస్తోంది. లోలెవల్ బ్రిడ్జిల వద్ద గుర్రపుడెక్కాతో పాటు ఎగువ నుంచి వచ్చిన చెత్తాచెదారం చేరి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతోంది. అధికారులు స్పందించి గుర్రపుడెక్కను, చెత్తను తొలగించాలని పలువురు కోరుతున్నారు.